సంపన్నులకు రాయితీలు, పేదలపై భారాలు :సిపిఐ, సిపిఎం ప్రచార బేరి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:–తొమ్మిదేళ్ల నరేంద్ర మోడీ పరిపాలనలో ప్రభుత్వ సంస్థలను ధ్వంసం చేసి సంపన్నులకు రాయితీలు ఇచ్చి పేదలపై అనేక భారాలు మోపారని సిపిఐ, సిపియం నియోజకవర్గ కార్యదర్శులు చినిరాజ్, జనార్ధన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కత్తి రవిలు విమర్శించారు. మండల కేంద్రంలో మంగళవారం బిజెపి పరిపాలనలో దేశాన్ని కాపాడుకుందాం రండి కార్యక్రమం ద్వారా ప్రతి దుకాణంలో కరపత్రాల ద్వారా మోడీ పరిపాలన ప్రజలు పడుతున్న తీరుపై ప్రచార బేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక, నిరంకుశ, బిజెపి మోడీని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదాన్ని దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు శ్రేణులు ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీరం చేస్తూ కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రధాని పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందన్నారు. కేంద్రం ప్రభుత్వానికి అడుగులకు మడుగులు ఒత్తుతున్న జగన్ ప్రభుత్వం మోడీ ఆదేశాలతో ఇంటి పన్ను,నీటి పన్ను, చెత్త పన్ను వేసి, ప్రతి ఏటా పెంచి ప్రజలపై భారాలు మోపుతుండటం దారుణమన్నారు. విభజన చట్ట ప్రకారం విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం ఉపసంహరించుకోవాలి కడపలో ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయాల్సి ఉండగా మోడీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో పాలకులకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ,సిపిఎం మండల కార్యదర్శులు కత్తి ధర్మయ్య, నలుగురు రమణయ్య, రమేష్, నాగరాజు, కమ్యూనిస్టు పార్టీల నాయకులు కృష్ణయ్య పీటర్ శీను ఆదయ్య సుబ్బయ్య ఈ మోహన్ తిరుపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు తోఫా పంపిణీ చేసిన దువ్వూరు శేషు రెడ్డి

విశాలాంధ్ర–చిట్టమూరు: మండల పరిధిలోని మల్లాం గ్రామంలో రంజాన్ మాసం సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకులు వ్యవసాయ సలహా మండల సభ్యులు దువ్వూరు శేషు రెడ్డి ఆధ్వర్యంలో మల్లాం ముస్లిం సోదరులకు ఇఫ్తర్ విందుతో పాటు రంజాన్ తోఫా ముస్లిం కుటుంబాలకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ముస్లిం మత పెద్దలు సుబాన్ బాయ్, కరిముల్లా బాయ్ మాట్లాడుతూ ప్రతి ఏటా దువ్వూరు శేషురెడ్డి పార్టీలకు అతీతంగా ముస్లింలను అంతా ఏకం చేసి రంజాన్ మాసంలో అన్ని కుటుంబాలకు తమకు తోచిన సహాయ సహకారాలు అందిస్తూ మసీదులో ప్రార్థనలు జరిపించి ముస్లిం సోదరులకు ఇఫ్తర్ విందు ఇవ్వడం ఆనవాయితీగా పెట్టుకున్నారని ముస్లింల మీద ఆయనకు ఉన్న ఆదరభిమానాలకు ఇది నిదర్శనమని ఆయన అన్నారు.

సొంత నిధులతో నెర్రి కాలువ మరమ్మతులు చేశాం: వేనాటి సతీష్ రెడ్డి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట.. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేనాటి సతీష్ రెడ్డి మాట్లాడుతూ పట్టణములో టిడిపి హయాంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని మన్నారు పోలూరు గ్రామంలో కూడా పేదలకు ఇల్లు ఇచ్చేందుకు 13 ఎకరాలని అప్పటి ప్రభుత్వం కొనుగోలు చేసిందని తెలిపారు. సులూరుపేట శాసనసభ్యులు మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ని లోకేష్ బాబుని తిడుతూనే సభ్యత సంస్కారం అడ్డు వస్తుందని మేము ఎవరిని తిట్టమని చెబుతూనే నోటికొచ్చినట్లు తిట్టడం ఎంతవరకు సబబు అన్నారు. ఇటీవల మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు నెలవల సుబ్రహ్మణ్యం నీ ఏవిధంగా మాట్లాడారు అనేది అందరికీ తెలుసు అన్నారు. అద్దాలు వేసుకుంటే కూడా కేసులు పెడతారా, నెర్రికాలువ మరమ్మతుల కోసం మా సొంత నిధులు 38 లక్షల రూపాయలు పెట్టి మరమ్మతులు చేశామని తెలిపారు. ఈ నియోజకవర్గంలో అభివృద్ధి జరిగింది అంటే అది కేవలం టిడిపి వల్లనే అని అన్నారు. మేము భూమి లాంటి వాళ్ళం పక్షెన విమానమైన భూమి మీద దిగాల్సిందే అని అన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ జిల్లాలో తెలుగుదేశం పార్టీ తరఫున ఆరుసార్లు ఎస్సీలకు ఎమ్మెల్యేలుగా అవకాశం కల్పించిన ఘనత మరి వేనాటి కుటుంబానికి ఉందని తెలిపారు. తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధిని కూడా మీ ఖాతాలో వేసుకుంటే ఎలా అన్నారు. మీరు మాట్లాడే భాష సరిగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుధాకర్ రెడ్డి, చిట్టేటి పెరుమాలు, కొక్కు శంకరయ్య, ఆకుతోట రమేష్, నులేటి రమణయ్య పాల్గొన్నారు.

మండలంలో రెవెన్యూ పాలన అస్తవ్యవస్థంగా ఉంది : ఎంపీపీ

విశాలాంధ్ర- వెంకటగిరి : వెంకటగిరి ఎమ్మార్వో పద్మావతి పనితీరు బాగాలేదని, రెవెన్యూ పాలన అస్తవ్యస్తంగా ఉందని, వెంకటగిరి ఎంపీపీ తంబిరెడ్డి తనూజ, ఎంపీటీసీలు, సర్పంచులు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తిరుపతి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వెంకటగిరి ఎమ్మార్వో మండలంలో జరుగుతున్న అసెస్మెంట్ గ్రామ సభలకు, రీ సర్వే గ్రామ సభలకు... వెంకటగిరి మండలంలోని ప్రజాప్రతినిధులకు ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదని, అదేవిధంగా ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వడం లేదని, మండలంలో గల ప్రజా పంపిణీ వ్యవస్థ అయిన "ఇంటింటికి రేషన్ పంపిణీ వ్యవస్థ" సరిగా జరగడం లేదని ఆ వినతి పత్రంలో తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయడంలో జాప్యం చేస్తూ... సకాలంలో ప్రజలకు అందించడం లేదని ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయాలపై తాము వెంకటగిరి ఎమ్మార్వో వివరణ కోరగా... మీకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని అంటున్నారని తెలిపారు. వెంకటగిరి మండలంలో రెవెన్యూ పాలన అస్తవ్యస్తంగా ఉందని... కనుక వెంకటగిరి ఎమ్మార్వో బదిలీ చేసి, తగు పరిపాలన చర్యలు తక్షణమే చేపట్టాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఇట్టి ఫిర్యాదు పై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామకుమార్ రెడ్డి అదేవిధంగా తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి కలిసి వ్రాతపూర్వకంగా ఇట్టి విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఎంపీపీ శ్రీమతి. తంబిరెడ్డి తనూజతో పాటు... వెంకటగిరి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, వైసీపీ సీనియర్ నాయకుడు తంబిరెడ్డి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉనికి కోసమే వారి ఉబలాటం

- బంగారు మలాం పనుల్లో 50 కిలోల బంగారం పక్కదారి పట్టిందని దుష్ప్రచారం

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీగోవింద రాజ స్వామి ఆలయ విమాన గోపురం బంగారు తాపడం పనుల్లో 50 కిలోల బంగారం పక్కదారి పట్టిందని హిందూ జన శక్తి సంస్థకు చెందిన శ్రీలలిత్ కుమార్, శ్రీఆదిపట్ల కళాపీఠం అధ్యక్షురాలు శ్రీమతి కరాటే కల్యాణి సోమవారం (17-4-2023) న టీటీడీపై అవాస్తవ ఆరోపణలు చేశారు. తమ ఉనికిని చాటుకోవడానికి వారు చేసిన నానా యాగీని తీవ్రంగా ఖండిస్తున్నాము.బంగారు తాపడం పనులు జరుగుతున్న పాత హుజూర్ ఆఫీసు ప్రాంగణంలో 24 గంటలూ సిసి కెమెరాల నిఘా ఉంటుంది. సంబంధిత సిబ్బంది లోనికి వెళ్ళాలన్నా, రిజిస్టర్ లో పేరు నమోదు చేసి, ఆభరణాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసేసే వెళ్ళాలి. ఇది నిషిద్ధ ప్రాంతం. స్ట్రాంగ్ రూమ్, పనిజరిగే ప్రాంతం లో పూర్తి స్థాయిలో అధికారుల నిఘా, విజిలెన్స్ బందోబస్తు కూడా ఉంటుంది. ఇంతటి పటిష్టమైన ప్రాంతం నుండి 50 కిలోల బంగారం పక్కదారి పట్టించారని ఆరోపించడం వారి అజ్ఞానానికి, ప్రచార యావకు నిదర్శనం.ఆలయ శిల్ప సంప్రదాయం ప్రకారం, జీయర్ స్వాములు,అర్చకుల సలహాలు తీసుకుంటూ స్థపతుల ప్రత్యక్ష పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి. ఇక్కడ శిల్పసంపదకు ఇబ్బంది కలిగించే ఆస్కారమే లేదు. ఈ విషయం తెలుసుకోకుండా సదరు వ్యక్తులు అవగాహనా రాహిత్యంతో ఆరోపణలు చేయడం మంచిది కాదు.గోల్డ్ మలాం పనులు చేసే కూలీలు విశ్రాంతి తీసుకునే ప్రదేశం(ఇది గోల్డ్ మలాం పనులు జరిగే ప్రాంతం కాదు) లో బంగారు మలాం పనులు చేసే కాంట్రాక్టర్ జ్యోతికి వివాహ ఆహ్వాన పత్రిక అందజేయడానికి ఒక ముస్లిం వ్యక్తి వచ్చారు. సదరు వ్యక్తులు ఈ సమయంలో అతన్ని పట్టుకుని యాగీ చేశారు. గోల్డ్ మలాం పనులకు అతనికి ఏ మాత్రం సంబంధం లేదు. అతనికి ఎలాంటి సబ్ కాంట్రాక్టు ఇవ్వలేదు. పబ్లిసిటీ పిచ్చితో ఇలాంటి వ్యక్తులు చేసే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని కోరడమైనది. సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించేలా ఇలాంటి అవాస్తవ ఆరోపణలు చేసిన సదరు వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

తిరుచానూరు రిపోర్టర్ మునిరామ్ రెడ్డి కి ఆత్మీయ సత్కారం

విశాలాంధ్ర -తిరుపతి : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులుగా తిరుచానూరు కు చెందిన వార్త రిపోర్టర్ మునిరామ్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికున్న సందర్భంగా తిరుచానూరులోని వారి కార్యాలయంలో కోలాహలంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వివిధ పార్టీల నాయకులు,మిత్రులు, శ్రేయోభిలాషులు కలిసి శుభాకాంక్షలు తెలిపి దుస్సాలువలతో ఘనంగా సన్మానించారు.అనంతరం మిత్రులు(వెంకటేష్,సుబ్బారెడ్డి) మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా వ్రాసే జర్నలిస్ట్ వృత్తికి న్యాయం చేయాలనే తపన,సమాజ శ్రేయస్సు కోసం కష్టపడే తత్వం ఉన్న వ్యక్తి మా మిత్రుడు కావడం మాకు గర్వకారణం,ఇప్పుడు జిల్లా జర్నలిస్ట్ యూనియన్ లో సముచిత స్థానం కల్పించనందుకు మరెంతో భాధ్యత పెరిగిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు వివిధ పార్టీల నాయకులు,మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయ్ కుమార్, వెంకటేష్, మహేష్,టిడిపి నాయకులు కిషోర్ రెడ్డి,హరిరామ్,జనసెన నాయకులు వెంకట్ రాయల్,ప్రతాప్, ఏ.పి దాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేణు సూర్య,ట్రైబల్ అవేర్నెస్ ఫోరం అధ్యక్షుడు బాలాజీ నాయక్,మిత్రులు సుబారెడ్డి,ప్రవీణ్, యుగంధర్, హరికృష్ణ, వేణు,ఆనంద్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలకు కార్మిక వర్గాన్ని సన్నద్ధం చేద్దాం

ఐ.ఎఫ్.టి.యు.అఖిల భారత మహాసభలలో చివరిరోజు బి.ప్రదీప్ పిలుపు

విశాలాంధ్ర- తిరుపతి: ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక,ఉద్యోగ, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు కార్మిక వర్గాన్ని సన్నద్ధం చేయాలని ఇఫ్టూ ఆలిండియా జనరల్ సెక్రటరీ బి.ప్రదీప్ పిలుపునిచ్చారు.మహాసభల చివరిరోజు గత 5సంవత్సరాల ఉద్యమ, నిర్మాణ, రాజకీయ కార్యకలాపాల నివేదికను ప్రదీప్ ప్రవేశ పెట్టారు. ఈ నివేదికపై వివిధ రాష్ట్రాల ప్రతినిధులు సుమారు 36మంది తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.అంగనవాడీ, ఆశ,బీడీ,జూట్, బొగ్గు,హమాలీ, మోటార్, భవన నిర్మాణ, మెడికల్, ఇండస్ట్రియల్, సెక్యూరిటీ తదితర రంగాలకు చెందిన ప్రతినిధులు మాట్లాడారు.మహిళా ప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు యిచ్చారు.చివరకు కొన్ని సవరణలతో నివేదికను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం మహాసభ ఈక్రింది నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.అధ్యక్షురాలు:- అపర్ణ (ఢిల్లీ)ఉపాధ్యక్షులు:-1)వి.కె.పటోలి.(జార?ండ్) 2)బి.ప్రదీప్(తెలంగాణా) 3)పి.ప్రసాద్(ఎ.పి)4)కుల్వీందర్ సింగ్(పంజాబ్) ప్రధానకార్యదర్శి:- టి.శ్రీనివాస్(తెలంగాణా)సహాయ కార్యదర్శులు:- 1)రాజ్ సింగ్ (పంజాబ్)2)కె.పోలారి(ఎ.పి)3)ఆశిష్(బెంగాల్)కోశాధికారి:-అన్వేష్ దాస్.(ఢిల్లీ)నేషనల్ కమిటీ సభ్యులు 1)రాధేశ్యాం(యు.పి)2)సుజన్ చక్రవర్తి (బెంగాల్)3) సురేష్ కనోజియా (బీహార్) 4)లాలురామ్(బీహార్)5)ప్రతాప్(ఒరిస్సా)6)చందన్(బెంగాల్)7)జోగేందర్ (పంజాబ్) 8) రాజేష్ (ఢిల్లీ)9),ఎం.వెంకటేశ్వర్లు (ఎ.పి)10) జి.భారతి(ఎ.పి)11) జనార్ధన్ (తెలంగాణా) 12)అరుణ(తెలంగాణా).

ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రభుత్వ ఆదేశాల అమలును ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులు అమలు చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : ఆరోగ్యశ్రీ జిల్లా డిసిప్లినరీ కమిటీ మొట్ట మొదటి సమావేశం జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి అధ్యక్షతన ఎక్స్ అఫిషియో అడిషనల్ సీఈఓ, ఆరోగ్యశ్రీ హెూదాలో ఆరోగ్యశ్రీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్స్ తో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ లో గుర్తించబడిన వ్యాధులకు నగదు రహిత ఆరోగ్యశ్రీ సేవలు అర్హత గల పేదవారికి, ఉద్యోగస్తులకు అందించాలని, చికిత్స సమయంలో నాణ్యమైన ఆహారం మరియు చికిత్స అనంతరం ఫాలో అప్ సమయంలో మందులు సరిపడా తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరంగా ఉండి వారి ఆరోగ్యానికి భరోసా కల్పించే విధంగా ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్ సేవలు ఉండాలని ఆ దిశలో ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాల దృక్పథం సేవలు ఉండాలని, వైద్యో నారాయనో హరి అని నమ్మి వచ్చే పేదవారికి సకాలంలో మంచి వైద్యం అందించి ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత వైద్యులపై ఉన్నదని హితవు పలికారు. ఆరోగ్య మిత్రలు పేద రోగులకు సరైన రీతిలో మార్గదర్శనం చేసి సహకారం అందించాలని అన్నారు.ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు ఉండరాదని, కానీ కొన్ని హాస్పిటల్స్ పై ఫిర్యాదులు నమోదు అవుతున్నాయని వాటిని తక్షణమే పరిష్కరించాలని చెప్పారు. మళ్ళీ మళ్ళీ ఫిర్యాదులు నమోదు అయితే సంబంధిత ఆసుపత్రి పై చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పర్యవేక్షణ బాధ్యత ఆసుపత్రి సూపరింటెండెంట్ వారిది అని, ఆసుపత్రి మెడికల్ కోఆర్డినేటర్ గా స్పెషలిస్ట్ డాక్టర్ ది బాధ్యతని సూచించారు. బర్డ్స్, పద్మావతి పిల్లల గుండె ఆసుపత్రి, స్విమ్స్ తదితర ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా నిబంధనల మేరకు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ఫిర్యాదులు లేకుండా పనితీరు ఉండాలని సూచించారు. రుయా హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ కింద పని చేయడానికి డేటా ఎంట్రీ ఆపరేటర్ల ను సరిపడా నిబంధనల మేరకు నియామకానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆరోగ్య మిత్రలు రోగులకు అందుబాటులో లేని పక్షంలో వారిపై చర్యలు ఉంటాయని, చికిత్స పొందిన రోగుల నుండి డబ్బులు వసూలు చేయడం లాంటి పనులు చేయరాదని అన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల నుండి ఆరోగ్యశ్రీ పేషెంట్ కు సంబంధించిన డిశ్చార్జ్ సమ్మరీ, ఆసరా లెటర్, కన్ఫర్మేటివ్ లెటర్, కన్సెంట్ లెటర్ తదితర పత్రాలను సకాలంలో అందజేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్ రెడ్డి, డిఎంహెచ్ఓ శ్రీహరి డిసిహెచ్ఎస్ ప్రభావతి, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ శివ కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి రుయా సూపరిడెంట్ నాగ మునీంద్రుడు, ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర శేఖర్, బర్డ్స్ స్పెషల్ ఆఫీసర్ రెడ్డప్ప మరియు పద్మావతి హార్ట్ అండ్ చిల్డ్రన్ స్పెషాలిటీ డైరెక్టర్ శ్రీనాథ్ ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ అట్రాసిటీ బాధితులకు అండగా ఉంటుంది: జిల్లా కలెక్టర్

క్రమం తప్పకుండా సకాలంలో కమిటీ సమావేశం నిర్వహించడం అభినందనీయం: ఎంయల్సి బల్లి కళ్యాణ చక్రవర్తి

విశాలాంధ్ర- తిరుపతి : జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎస్.సి, ఎస్.టి వర్గాల అభ్యున్నతికి, వారి సమస్యలను పరిష్కరించి న్యాయం చేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తుందని, ఏదైనా సమస్య ఉంటే సకాలంలో తెలిపితే తప్పక సత్వర చర్యలు చేపడతామని కమిటీ చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ యొక్క 2023 సం. మొదటి సమావేశం నిర్వహించగా ఎం.ఎల్.సి. బల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఎస్.పి. పరమేశ్వర్ రెడ్డి, డి.ఆర్.ఓ. శ్రీనివాసరావు,ఆర్.డి.ఓ.లు కనకనరసా రెడ్డి, కిరణ్ కుమార్, రామారావు, చంద్రమునీ రనాల్, కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, కమిటీ కన్వీనర్ చెన్నయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి2023 నాటికి జిల్లాలో ఎస్.సి, ఎస్.టి లకు సంబంధించిన కేసులు 85 నమోదు అయ్యాయని, ఎఫ్.ఐ.ఆర్., చార్జి షీట్ అయిన బాదితులకు మానిటరీ రిలీఫ్ ద్వారా రూ.82.20 లక్షలు నిర్దేశించిన సమయానికి చెల్లించడం జరిగిందని వివరించారు. గత త్రైమాసికం లో డిసెంబర్ ఆఖరి వరకు 21 కేసులు నమోదు కాగా, జనవరి23 నుండి మార్చి23 వరకు 25 కేసులు నమోదు అయ్యాయని అన్నారు. ఈ మొదటి త్రైమాసికం నాటి వరకు 67 కేసులు పరిశోధన దశలో పురోగతిలో ఉన్నాయని అన్నారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు ఎంతో ఫలవంతంగా జరగడానికి సహకరిస్తున్న కమిటీ సభ్యులందరికీ కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.ఎం ఎల్ సి కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ క్రమం తప్పకుండా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకుని సమీక్షించుకోవడం ద్వారా సంబంధిత సమస్యలు పరిష్కారం సత్వరమే జరిగే అవకాశాలు ఉన్నాయని, మన జిల్లాలో క్రమం తప్పకుండా ఈ సమావేశం జరగడానికి చొరవ తీసుకుంటున్న జిల్లా కలెక్టర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసుల నమోదులో జాప్యం లేకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నా కేసుల ట్రయల్ చిత్తూరు జిల్లాలోని కోర్టులో జడ్జి పరిధిలో ఉందని, దీనికి రెగ్యులర్ జడ్జి లేకపోవడం వలన ముద్దాయిలకు చట్టపరంగా శిక్షలు పడడంలో కానీ, తీర్పుల లో జాప్యం కలుగుతోందని అన్నారు. ఏదైనా సమస్యలు గుర్తించిన వెంటనే పై అధికారులకు గానీ, తనకు నేరుగా సమాచారం ఇవ్వాలని సభ్యులకు సూచించారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ పలు ప్రాంతాల్లో ఇంకా హరిజనవాడలు ఉన్నాయని వాటి పేరు మార్పుకు చర్యలు తీసుకోవాలని కోరగా కలెక్టర్ స్పందిస్తూ డిపిఓ వారు గ్రామాల్లో గ్రామసభ తీర్మానం చేసి పంపాలని గెజిట్ వెలువడిన తర్వాత పేరు మార్పు జరుగుతుందని తెలిపారు. సదరు ఆదేశాలు డిపిఓ నుండి పంచాయితీ కార్యదర్శులకు అందాయని, వారు సత్వరమే చర్యలు గైకొనేల పర్యవేక్షిస్తామని తెలిపారు. అలాగే సభ్యులు వారి దృష్టికి వచ్చిన భూములకు సంబంధించిన, స్మశాన వాటికలు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అంశాలపై కమిటీ దృష్టికి తెచ్చారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ దిశా చట్టం పకడ్బందీగా అమలు, కేసులపై కఠినంగా చర్యలు చేపట్టాలని కోరారు. స్పందించిన కలెక్టర్ తప్పక వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.సమావేశ ప్రారంభంలో కన్వీనర్ చెన్నయ్య గత సమావేశంలో లేవనెత్తిన అంశాలపై తీసుకున్న చర్యలను కమిటీకి వివరించారు.ఈ కమిటీ సమావేశంలో అధికారిక సభ్యులుగా ఉన్న జిల్లా ఆడిట్ అధికారి జయపాల్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లైస్ సుమతి, శ్రీనివాస నాయక్, సభ్యులు ప్రసాద్ బాబు,వెంకట రమణ, మహేష్, సురేష్ బాబు, ఎన్.జి.ఓ మెంబర్లు రోఫ్ సంస్థ మునిచంద్రారెడ్డి, ప్రగతి వెంకటరమణ, ఎబిఎంఎం వెంకటాచలం, పోలీసు అధికారులు, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఒకేసారి చంద్రగిరి నియోజక వర్గంలోని ప్రజలందరికీ వైద్య పరీక్షలు

ఈ నెల 21న కలెక్టరేట్ లోని ఉద్యోగస్తులకు మరియు తుడా సిబ్బందికి వైద్య పరీక్షలు: కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : ఆరోగ్యవంతమైన భవిత, ప్రజలు రాష్ట్రానికి, దేశానికి వెన్నెముక అని భావించిన రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ మరియు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని ప్రభుత్వ లక్ష్యాన్ని వైద్య ఆరోగ్య శాఖ వారు అంది పుచ్చుకోవాలి అని, అదే దిశలో చంద్రగిరి నియోజకర్గంలో గౌ. శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి వారి ఆధ్వర్యంలో తుడా సహకారంతో పెద్ద ఎత్తున ప్రజలకు అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించి రోగ నిర్ధారణ చేసి రోగం తీవ్రం కాకుండానే ముందుగానే గుర్తించి చికిత్స అందించే దిశలో చర్యలు చేపట్టడం అభినందనీయం అని, ఇది దేశంలోనే మొట్టమొదటి సారిగా అమలు చేయబడుతోందని మిగిలిన రాష్ట్రాలకు ఇది దిక్సూచి అవుతుందని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వైద్య అధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో పేద ప్రజలకు అసంక్రమిత వ్యాధుల పరీక్షలు ఈ నెల 24 నుండి సచివాలయ పరిధిలో రోజుకు 4000 మందికి ఒక్కో సచివాలయం కు 2000 మంది చొప్పున రెండు రోజులు, రెండు ప్రదేశాల్లో వైద్య పరీక్షలు చేపట్టి 90 రోజుల్లో నియోజక వర్గంలోని ప్రజందరూ కవర్ అయ్యేలా ప్రణాళిక ఏర్పాటుతో, రోగ నిర్ధారణ అయిన తర్వాత చికిత్సకు ఆరోగ్యశ్రీ సంబంధిత ఆసుపత్రికి లేదా ప్రైవేట్ ఆస్పత్రి కి రెఫర్ చేయడం జరుగుతుందని అన్నారు. చికిత్స అనంతరం ఫాలోఅప్ మందులు గైడెన్స్ తరచూ గృహ సందర్శన ద్వారా చేపట్టడం జరుగుతుందని అన్నారు. దీనివలన ముందుగానే రోగనిర్ధారణ జరిగి చికిత్స చేసి ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుందని, ఆరోగ్యశ్రీ పై ఒత్తిడి తగ్గుతుందని ఈ బృహత్తర కార్యక్రమానికి అందరూ సహకరించి సమన్వయంతో పేదల ఆరోగ్యం కొరకు చేపట్టిన యజ్ఞాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పరీక్షలు 106 సచివాలయాల పరిధిలో సుమారు 5 లక్షల మంది జనాభా కలిగిన చంద్రగిరి నియోజకవర్గంలో రోజువారిగా 104 వాహనాల ద్వారా పరీక్షలు జరిగే ప్రాంతాలు, వాటి తేదీలు, వాటికి కేటాయించబడిన వైద్యాధికారులు సిబ్బంది, వాటి వివరాలను మ్యాపింగ్ చేసి ముందుగానే ఆ గ్రామంలో దండోరా వేసి ప్రజలకు అవగాహన కల్పించి ఈ సదవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకునేలా చర్యలు చేపడుతున్నామని వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్య ఆసుపత్రులు యాజమాన్యాలు ఇందులో భాగస్వాములై వారి సిబ్బంది ని వివరాలను మ్యాపింగ్ చేసి సహకరించాలని తెలిపారు. వైద్య పరీక్షల నిర్వహణకు బ్లడ్ శాంపిల్స్ కొరకు ఒక్కో చోట 30 కౌంటర్లు ఏర్పాటు చేసి వైద్య పరీక్షకు వచ్చే ప్రజలకు టైం స్లాట్ కేటాయించడం జరుగుతుందని సదరు మెడికల్ రిపోర్టులు యాప్ లో ఆన్లైన్ అప్లోడ్ చేసి భవిష్యత్తు కొరకు అందుబాటులో ఉంచటం జరుగుతుందని తెలిపారు. ఈ విధమైన స్క్రీనింగ్ పరీక్షల ద్వారా ఆయా సచివాలయ పరిధిలోని ప్రజలకు గల ఆరోగ్య సమస్యల రికార్డు ఏర్పాటుతో అవసరమైన మేరకు మందులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టే ఒక పక్కా డేటాబేస్ ఉంటుందని తెలిపారు. దీని ద్వారా క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగా గుర్తించే అవకాశం ఉంటుందని వారికి మంచి చికిత్స అందించి వారి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలోనే ఈ 104 వాహనాల ద్వారా 65 రకాల పరీక్షలు చేసి, 105 రకాల మందులు అందుబాటులో ఉంచి సేవలు అందిస్తున్నామని, ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా తదితర పరీక్షలు నిర్వహించేలా స్క్రీనింగ్ పరీక్షలు చంద్రగిరి నియోజక వర్గంలో చేపడుతున్నామని అన్నారు. ఇందులో భాగంగా ముందుగా ఈనెల 21న కలెక్టరేట్లో ఉద్యోగస్తులకు తుడా సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, వివరాలను సరిచూడడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో తుడా విసి హరికృష్ణ, ఎస్డిసి భాస్కర్ నాయుడు, శీహరి,డి సి హెచ్ ఎస్ ప్రభావతి, రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ అధికారి, మరియు ప్రభుత్వ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ , స్విమ్స్ సూపరింటెండెంట్, బర్డ్స్ స్పెషల్ ఆఫీసర్ రెడ్డప్ప మరియు పద్మావతి హార్ట్ అండ్ చిల్డ్రన్ స్పెషాలిటీ డైరెక్టర్ శ్రీనాథ్, ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం పాల్గొన్నారు.

ఆర్.కె.అబాకస్ విద్యార్థులకు అవార్డ్స్ ప్రదానోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక కె.టి.రోడ్డు నందు ఆర్.కె.అబాకస్ నందు శిక్షణ పూర్తి చేసుకున్న మూడు విభాగాల విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు. మంగళవారం జరిగిన అవార్డ్స్ ప్రదానోత్సవం కార్యక్రమకానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వం హైస్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్‌రెడ్డి చేతుల మీదుగా ఆ సంస్థ చైర్మన్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి సమక్షంలో మొదటి విభాగం నందు ప్రథమ, ద్వితీయ, తృతీయ అవార్డ్స్‌ను అందించారు. అలాగే జూనియర్ విభాగం నందు శ్రావత్, శ్రీశ్వహరుత్, గురుమేచుదేవ్‌కు మెడల్స్‌ను అందజేశారు. మొదటి విభాగంలో బి.చరిత, రుద్రప్రతాప్, మనోజ్‌కుమార్‌కు, రెండవ విభాగంలో వశీకర్ కృష్ణ, కాత్విక్ చంద్ర, జయదీప్‌లకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్, షీల్డ్స్, మెడల్స్‌ను, నగదు బహుమతులను అందజేశారు. ఆ సంస్థ డైరెక్టర్ ఆర్.కె.విమల మాట్లాడుతూ విజ్‌కిడ్ అబాకస్ ఎడ్యుకేషనల్ ఛైన్నై వారిచే ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. అబాకస్ సలహాదారుడు ఆర్.ఆర్.ఆర్.రెడ్డి మాట్లాడుతూ మా సంస్థ నందు జాతీయ, అంతర్జాతీయ అవార్డ్స్ పొందిన ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో అబాకస్ శిక్షణ తీసుకోవడం వలనే అని తెలిపారు. విశ్వచందన్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్.కె.అబాకస్‌లో శిక్షణ పొందిన మూడు విభాగాల విద్యార్థులకు అవార్డ్స్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు.

గంగమ్మ కుంభాభిషేకానికి ప్రసాద వితరణకు రాయలసీమ రంగస్థలి బియ్యం వితరణ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ దేవత కుంభాభిషేకానికి ప్రసాద వితరణకు రాయలసీమ రంగస్థలి 10 మూటల బియ్యం వితరణ చేశారు. తిరుపతి గంగమ్మ జాతర రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటిం చింది. మే 1 నుండి జరిగే అమ్మవారి కుంభాభిషేకానికి ప్రసాద వితరణ కోసం రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు డి.తిరుమలయ్య సారధ్యంలో 250 కేజీలు గల 10 మూటలు బియ్యాన్ని దేవస్థానం వారికి అందజేశారు. రంగస్థలి కళాకారులు తమదైన ప్రత్యేక శైలితో శ్రీకృష్ణదేవరాయుని వేషధారణలో పి.ముని సుబ్రమణ్యం, తెనాలి రామకృష్ణగా మేకల గంగయ్య పాల్గొనగా, కార్యదర్శి కె.ఎస్.రాజా, సురేష్‌స్వామి, కోదండపాణి, అబ్బిల వెంకట్రా మయ్య, కస్పా పద్మనాభన్, కల్యాణి, కవిత, శోభ, ఎం.రవి, కె.తిరుపాలా చారి, టి.నరసింహారెడ్డి, కళాకారులు గంగమ్మకు 101 కొబ్బరి కాయలు కొట్టి విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు. తిరుపతి ప్రజలను గంగమ్మ దేవత చల్లగా చూడాలని కోరుకున్నారు. గంగమ్మ దేవాలయ నిర్వాహకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్విమ్స్ ఫిజయోథెరఫి విభాగం పేషంట్స్ సౌకర్యార్థం

మాన్యువల్ టిల్ట్ టేబుల్ విరాళం

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) హాస్పిటల్‌కి మంగళవారంఉదయం 12 గం.లకు స్విమ్స్ డైరెక్టర్ చాంబర్ నందు తిరుపతికి చెందిన యస్.రవీంద్రనాథ్ రెడ్డి వారి తండ్రిసహకారంతో స్విమ్స్ హాస్పిటల్స్ కి 24 వేల రూ విలువగల మాన్యువల్ టిల్ట్ టేబుల్ ను విరాళంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.బి.వెంగమ్మ కి అందజేశారని స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు.రవీంద్రనాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ.మా తండ్రి ఎన్.క్రిష్టారెడ్డి కీళ్ళ నొప్పులతో బాధపడుతూ ఫిజియోథెరఫి తర్వాత కొలుకున్నారని తన లాంటి వారి కోసం స్విమ్స్ ఫిజియోథెరఫి విభాగం వారికి మాన్యువల్‌టిల్ట్ టేబుల్ ను ఈ రోజు విరాళంగా అందించడం జరిగిందని తెలియజేశారు.స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.బి.వెంగమ్మ మాట్లాడుతూ.దాతలైన ఎన్.రవీంద్రనాథ్ రెడ్డి, ఎన్. క్రిష్టారెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ మాన్యువల్ టిల్ట్ టేబుల్ ను ఫిజియోథెరఫి డిపార్ట్మెంట్ పేషంట్స్ కొరకు వినియోగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.యం.ఓ, డా.కోటిరెడ్డి , ఫిజియోథెరఫీ కళాశాల ప్రిన్సిపల్ డా.కె.మాధవి, ఎన్.రవీంద్రనాథ్ రెడ్డి మిత్రులు కె. హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన తాతయ్య గుంట గంగమ్మ ఆలయ పనులు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ ఆలయ పనులను, రోడ్డు విస్తరణ పనులను మంగళవారం పరిశీలించిన ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి,నగర మేయర్ డాక్టర్ శిరీష,గంగమ్మ ఆలయానికి ఇరుకు రోడ్లను వెడల్పు చేసేందుకు బిల్డింగ్ ఓనర్లు స్వచ్ఛందంగా ముందుకు వారి స్థలాలను ఇచ్చి రోడ్డు వెడల్పుకు సాయపడ్డారన్నారు.తాతయ్య గుంట గంగమ్మ జాతరను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు.గంగమ్మ జాతర అత్యంత వైభవంగా నిర్వహించబోతున్నాం.మే ఒకటో తారీఖు కల్లా ఆలయ పనులు పూర్తిచేసుకుని 5వ తేదీకి మహా కుంభాభిషేకం చేయనున్నాం.ఈ జాతరలో భక్తులంతా పాల్గొని జయప్రదం చేసి గంగమ్మ తల్లి కృపకు పాత్రులు అవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. మెహన్,యం.ఈ.చంద్రశేఖర్, యం.హెచ్.ఓ. హరికృష్ణ, ఏ.సీ.పీలు.గుణ శేఖర్, షణ్ముగం, గంగమ్మ గుడి చైర్మన్ గోపి యాదవ్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, దొడ్డ రెడ్డి సిద్ధారెడ్డి, దొడ్డ రెడ్డి శంకర్ రెడ్డి, మురళి, తులసి,భరణి, ముని శేఖర్ రెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం ఉదయం తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ దామలచెరువు హరిత ఐఏఎస్ పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేసారు. మొదట వార్డు పర్యటనలో భాగంగ కస్తూరిభాయ్ సంధు, అండర్ రైల్వే బ్రిడ్జ్, కర్నాలవీధి, బేరివీధి ప్రాంతాల్లో పర్యటిస్తూ శానిటేషన్ పై తగు శూచనలు జారీ చేసారు. కాలువలను పరిశీలిస్తూ మురుగునీరు సాఫిగా వెల్లెందుకు కాలువల్లో సీల్ట్ తొలగించే ప్రకియ చేపట్టాలన్నారు. సచివాలయ సిబ్బంది శానిటేషన్ పై నిరంతరం అప్రమత్తంగా వుండాలని, ప్రజలకు అవగాహన కల్పించేలా చూడాలన్నారు. శ్రీనివాససేతు మూడవదశ జరుగుతున్న పనులను పరిశీలిస్తూ తిరుచానూరు మండి వద్ద నుండి ఫ్లైఓవర్ పై ప్రయాణించి రామానుజ సర్కిల్ మీదుగా రేణిగుంట వైపు శ్రీనివాససేతుపై జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచనలు జారీ చేసారు. అదేవిధంగా ప్రకాశంరోడ్డు నుండి కోర్టుకు వెల్లె రోడ్డును వెడల్పు చేస్తున్న పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలన్నారు. టౌన్ క్లబ్, మ్యూజిక్ కళశాల వద్ద నిర్మిస్తున్న ఫ్రీ లెఫ్టుల పనులను చూసి త్వరగా పూర్తి చేయాలన్నారు. భాలాజీకాలనీ పూలె సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన సర్కిల్ వద్ద ఫౌంటెన్ ఏర్పాటును చేయాలన్నారు. మహిళా యూనివర్శిటీ నుండి సీతమ్మనగర్ వైపు వెలుతున్న మాస్టర్ ప్లాన్ రోడ్డును పరిశీలించి త్వరితగతిన పనులను పూర్తి చేసేందుకు చూడాలన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు గొల్లవానిగుంట, హిరోహెూండా షోరూము పరిసరాలను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, హెల్త్ ఆఫిసర్ డాక్టర్ హరికృష్ణ, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు బాలసుబ్రహ్మణ్యం, షణ్ముగం, డిఈలు దేవిక, మహేష్, శానిటరి సూపర్ వైజర్ చెంచెయ్య పాలొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

క్రమబద్ధీకరణపై ఉద్యోగ సంఘాలు హర్షం

విశాలాంధ్ర - గంగవరం: రెండవ విడత ఎంపికైన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరణ ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేసిన నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉద్యోగులు కేక్ కట్ చేసి ప్రభుత్వానికిధన్యవాదాలు తెలిపారు. ఏపీఎన్జీఓ సంఘం అధ్యక్షుడు ఆనందబాబుమాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల బదిలీలపై ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరి మాట్లాడుతూ ఫెడరేషన్ నిరంతర కృషి తో పాటు ఎన్జీఓ సంఘం తోడ్పాటుతో ఉద్యోగులకు ఈ ఫలితం దక్కిందన్నారు. ముఖ్యమంత్రికి మరియు రాష్ట్ర కేబినెట్ కు, జిల్లా అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివ ప్రసాద్ మరియు పరిపాలనాదికారి వినోద కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ మండల అధ్యక్షులు దామోదరం నాయుడు, సచివాయ సిబ్బంది రాజు, బిందు, జయకుమార్, రమణ, సమీర్, దిలీప్, రాకేష్, పూర్ణిమ, కావ్య పాల్గొన్నారు.

ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

రూ,10 లక్షల రూపాయలతో కేకే. ఫౌండేషన్ ధాతృత్వం

విశాలాంధ్ర - వి. కోట : ఆ పంచాయతీ కి ఓ ప్రత్యేకత ఉంది. అక్కడ కిరణ్ ఫౌండేషన్ అనే సంస్థ ఉంది. ఆ సంస్థ ఆ పంచాయతీ పరిధిలోని 25 గ్రామాల్లో పేదల ఇంట కళ్యాణం జరిగినా అలాగే ఎవరైనా కాలం చాలించిన నేనున్నానంటూ కుటుంబానికి తక్షణమే రూ, 5000 ఆర్థిక సహాయం అందించే ఆపన్నహస్తమది. అతడే కోట్ల కిరణ్ కుమార్ రెడ్డి,వి. కోట మండలం కొంగాటం పంచాయతీ కి చెందిన ఆ గ్రామం ఎల్లాగరం. కే. కే ఫౌండేషన్ పేరు మీద అతను ఎన్నో సహాయ సహకారాలు అందిస్తుంటాడు. అంతేకాదు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆ పంచాయతీ లోని 25 గ్రామాల్లో ముస్లిం లకే కాదు కుల మతాల కతీతంగా ప్రతి పేదకుటుంబానికీ రంజాన్ తోఫా ను గత కొన్ని సంవత్సరాలుగా ఇచ్చే ఆనవాయితీ గా కొనసాగిస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం పంచాయతీ లోని 2500 కుటుంబాలకు ఒక చీర తో పాటు నాణ్యమైన బియ్యం, చెక్కర, నూనె, మైదాపిండి, సేమియా, ఉప్పు కలిగిన సంచులు సుమారు రూ, 10 లక్షల రూపాయలు విలువ చేసే రంజాన్ తోఫా ను వారి సోదరులు అరుణ్ కుమార్ రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి లతో కలసి పంపిణీ చేశారు . ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా కేకే ఫౌండేషన్ సభ్యులు ప్రతి కుటుంబాల వద్దకు వెళ్లి అందజేశారు. ఈసందర్భంగా కే కే ఫౌండేషన్ అధినేత కోట్ల కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ లో పండుగ సమయాల్లో ప్రతి కుటుంబం సంతోషం గా ఉండాలన్నదే తన అభిమతమన్నారు.

ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం యల్లంకివారి పల్లి గ్రామ సచివాలయం పరిధిలో ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యదర్శులు శ్రీ బాబు, ప్రవీణ్ కుమార్ అన్నారు. పోశం వారి పల్లెలో మంగళవారం ఆధార్ కేంద్రాన్ని నిర్వహించి పలువురికి ఆధార్ కార్డు లో మార్పులు, చేర్పులు రెన్యువల్ చేశారు. ఆధార్ కార్డును 10 సంవత్సరాలు మునుపు తీసుకున్న వారు తప్పని సరిగా తిరిగి రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ గౌతమి పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి గడ్డి లారీకి మంటలు

అగ్నిమాపక సిబ్బంది రాకతో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - వి. కోట : విద్యుత్ తీగలు తగిలి వరి కసువు లారీలో మంటలు అంటుకున్నాయి. డ్రైవర్ చాకచక్యం తో పాటు అగ్నిమాపక సిబ్బంది రాకతో పెను ప్రమాదం తప్పింది. ఎవ్వరికీ గాయాలు కాలేదు, వివరాల్లోకి వెళితే చిత్తూరుకు చెందిన గోపి తమిళనాడు రాష్ట్రం నుండి లారీల ద్వారా ఎండు వరి కసువు మోపులను తెచ్చి వి. కోట, శాంతీపురం తదితర ప్రాంతాల్లో పశువుల కు మేత గా విక్రయించేందుకు గాను వరి కసువుతో వచ్చిన లారీ మంగళవారం మండల పరిధిలోని కారకుంట గ్రామం వద్ద వెనక్కు తిప్పుకునే ప్రయత్నం లో పైనున్న విద్యుత్ తీగలు వరి కసువు మోపులను తాకడంతో మంటలు వ్యాపించాయి. గమనించిన డ్రైవర్ లారీని పక్కకు పెట్టి గ్రామస్తుల సహాయం తో అంటుకున్న మోపులను లారి నుండి కిందకు తోసేశారు. అప్పటికే సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారి డి.ప్రవీణ్ కుమార్,సిబ్బంది నరేష్, కృష్ణయ్య, బాలకృష్ణ, లక్ష్మి నారాయణ, సతీష్,రెడ్డెన్న, రఘుపతి, రామ్మూర్తి తదితరులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పి వేశారు.

రాబోయే ఎన్నికల్లో వైసీపీకి విజయం తథ్యం:సర్పంచ్

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:-రాబోయే ఎన్నికల్లో వైసీపీకి అత్యధిక మెజార్టీతో విజయం తధ్యమని సర్పంచ్ రాణి అన్నారు. పులిచెర్ల మండలం పులిచెర్ల పంచాయతి లో మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. నవరత్నాల పథకాన్ని కులమత, బేధ,వివక్షత లేకుండా అన్ని వర్గాల ప్రజల లబ్ధి చేకూరాలని సంక్షేమ పథకాలను అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ ప్రభాకర్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు నవరత్న పథకాలు

విశాలాంధ్ర - కుప్పం: గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం లో బాగంగా మంగళవారం కుప్పం మండలం మంకలదొడ్డి పంచాయతీ లో ఎమ్మెల్సీ భరత్ నిర్వహించారు. ప్రతీ గడప గడపకు వెళ్లి వారి సమస్యలను ఎమ్మెల్సీ భరత్ తెలుసుకొని సమస్యలను తక్షణమే పరిష్కరించారు. జగన్మోహన్ రెడ్డి సీఎంగా బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి ప్రజల కోసమే కృషి చేస్తు న్నారని, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే నవరత్నాల పథకాలను అర్హులు అయిన ప్రతి కుటుంబానికి లబ్ధి

చేకూరేలా తీసుకురావడం జరిగిందని అన్నారు. ప్రతి కుటుంబం కూడా నవరత్నాల పథకాలు ద్వారా లబ్ధి పొంది ఆర్థిక పరంగా అభివృద్ధి చెందుతున్నారనన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారపరమైనవి వేటినైనా అధికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే స్పందించి వీలైనంత త్వరగా పరిష్కరించే చర్యలు తీసుకోవాలని మంకల దొడ్డి పంచాయతీ సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు , ప్రజా ప్రతినిధులు, సర్పంచ్ అధికారులు పాల్గొన్నారు.

సీఎంని కలిసిన సినీ నిర్మాత షణ్ముగం సప్పాని

విశాలాంధ్ర-పాలసముద్రం: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని సినీ నిర్మాత వైసీపీ యువ నాయకులు షణ్ముగం సప్పాని జగన్మోహన్ రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్న పథకాలతో ఏ రాష్ట్రంలో అమలు కానంతగా మన రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజలు మీ పాలనలో మీరందిస్తున్న సంక్షేమ పథకాలతో ఎంతో సంతోషంగా ఉన్నారని అదేవిధంగా రైతులు కూడా ఎంతో ఆనందంగా ఉన్నారని రాబోయే ఎన్నికల్లో కూడా మిమ్మల్ని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మీ నాయకత్వంలో నేను మా కుటుంబం పనిచేయడం మా భాగ్యమని ఎప్పుడు మేము మీ వెంటే ఉంటామని ఆయన జగన్మోహన్ రెడ్డికి తెలిపారు ముఖ్యమంత్రి కూడా ఎంతో ఆప్యాయంగా పలకరించి మీ కృషిని గుర్తించి మీకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - కుప్పం : దేశ వ్యాప్తంగా అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14-04-2023 నుండి 20-04-2023 తేది వరకు నిర్వహిస్తున్న సందర్భంగా కుప్పం అగ్నిమాపక కేంద్రం అగ్నిమాపక అధికారి ప్రవీణ్ కుమార్ వారి ఆధ్వర్యం లో 5వ రోజున కుప్పం పట్టణములోని భారత్ పెట్రోల్ బంకు నందు యజమాన్యంనకు, సిబ్బందికి అగ్నిప్రమాదలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏవైనా ప్రమాదాల చేసుకున్నప్పుడు ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోవాలని సూచనలతో ముద్రించబడిన కరపత్రాలు పెట్రోల్ బంక్ సిబ్బంది కి పంచిపెట్టారు. ఈ కార్యక్రమములో కుప్పం అగ్నిమాపక అధికారి డి. ప్రవీణ్ కుమార్, అగ్నిమాపక సిబ్బంది రెడ్డెన్న సత్య, లక్ష్మినారాయణ, మణి, రామ్మూర్తి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

సర్పంచుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్రంలో నిధులు విధులు లేక ఉత్సవమూర్తులుగా ఉన్న సర్పంచుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్ట నున్నట్లు రాష్ట్ర పంచాయతీ చాంబర్ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ హెచ్చరించారు. మంగళవారం చిత్తూరు నగరంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా సర్పంచుల సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇటీవల రాష్ట్రపతి చేతుల మీదగా న్యూఢిల్లీలో ఇచ్చిన పంచాయతీరాజ్ జాతీయ 46 అవార్డుల్లో ఆంధ్రప్రదేశ్ కి ఒక్క అవార్డు కూడా రాకపోవడం అనేది జగన్ ప్రభుత్వం సిగ్గుతో తల తీసుకోవాలన్నారు. జగన్ ప్రభుత్వం గ్రామపంచాయతీల, సర్పంచుల పట్ల వ్యవహరిస్తున్న తీరును ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం మొదటినుంచి వ్యతిరేకిస్తున్న ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల, సర్పంచుల పట్ల వ్యవహరిస్తున్న నిర్లక్ష్యాన్ని తెలుసుకొని బాధ్యత వహిస్తూ ఏపీకి ఒక్క అవార్డు కూడా రానందున రాష్ట్రంలోని సర్పంచులు అందరికీ క్షమాపణ చెప్పి మా డిమాండ్లు పరిష్కరించాలన్నారు. రాష్ట్ర నేతలక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ ఎంతో కష్టపడే మనస్తత్వం, తెలివితేటలు ఉన్న సర్పంచులు మన రాష్ట్రంలో ఉన్నా కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వ చేతకాని పాలన వలన మన రాష్ట్రానికి ఒక్క అవార్డు కూడా రాలేదని, రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులను పూర్తిగా నిధులు, విధులు లేకుండా ఉత్సవ విగ్రహాలు లాగా మార్చి వేసిందని, మా నిధులు మా గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమ చేయకుంటే, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. న్యాయబద్ధమైన మా 13 డిమాండ్ల సాధన కోసం రాజకీయాలకతీతంగా రాష్ట్రంలోని సర్పంచులందరినీ కలుపుకొని ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించినారు. ఈ సర్పంచుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, ఉమ్మడి చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్, ఉమ్మడి చిత్తూరు జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కోకా ప్రకాష్ నాయుడు, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కుప్పాల మురళి, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర నాయకులు రాఘవ రాజు మణిరాజ్, సర్పంచుల సంఘం రాష్ట్ర సెక్రెటరీ రెడ్డి రాము, పంచాయతీరాజ్ ఛాంబర్ స్టేట్ సెక్రటరీ వానపల్లి ముత్యాలరావు, చిత్తూరు జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు రెడ్డివారి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మట్టి దోపిడీపై డిప్యూటీ సిఎం కు సెల్ఫీ ఛాలెంజ్...!

విశాలాంధ్ర-వెదురుకుప్పం: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఇలాకాలో కోట్లాది రూపాయల మట్టి దోపిడీ జరుగుతోందని తెలుగుదేశం పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ బాధ్యులు భీమినేని చిట్టిబాబు నాయుడు మంగళవారం సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని శ్రీరంగరాజపురం మండలంలో అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం ఎదురుగా ఉన్న కొండను అక్రమంగా మట్టిని తరలించి రెండవ ఋషికొండగా మార్చేశా న్నారు. ఇదే విషయాన్ని యువగళం పాదయాత్రలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు ఆధ్వర్యంలో సెల్ఫీ ద్వారా పరిస్థితిని ప్రభుత్వానికి తెలియజేశారు. దీంతో చిత్తూరు-తచూర్ నేషనల్ హైవే పనులు ఆగిపోయాయన్నారు. కే సి సి కంపెనీ నిర్వహించే గ్రావెల్ క్వారీల నుంచి సుమారు 200 కోట్ల పైబడి అవినీతి జరి గింద ని చెప్పారు. వీట న్నింటిపై సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరి

నా కూడా అధికా రులు అందించలే దన్నారు. ఇదంతా డిప్యూటీ సిఎం నారాయణ స్వామి కనుసన్నల్లోనే ఎటువంటి అనుమతులు లేకుండా కొండలను తొలచి సొమ్ముచేసుకుం టున్నారన్నారు. జిల్లా పాలనాధికార యంత్రాంగం పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జంట హత్యల కేసును ఛేదించిన పోలీసులు

- వన్యమృగాల కోసం విద్యుత్ తీగలు లాగిన నిందితులు - విద్యుత్ తీగలు తగిలి మృతిచెందిన భార్య,భర్త

విశాలాంధ్ర - చౌడేపల్లె : ఉమ్మడి జిల్లాల్లో కలకలం రేపిన చౌడేపల్లి మండల జంట హత్యలు కేసును పోలీసులు ఛేదించారు. ఎస్.ఐ.రవికుమార్ కథనం మేరకు వివరాలు. ఈనెల 13వ తేదీ (గురువారం) పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లి మండలము,శెట్టిపేట పంచాయతీ,ఎర్రగంగన్న గారి పల్లి చెందిన కొండూరు వెంకటరాజుకు చెందిన వ్యవసాయ బావిలో ఒక మూట నీళ్లపై తేలాడుతూ వుండగా ఆ విషయాన్ని వీఆర్వో రెడ్డెప్ప చౌడేపల్లి పోలీసులకు సమాచారము ఇచ్చి,గ్రామస్తులు బావిలో తేలియాడుచున్న మూటను విప్పిచూడగా మునీంద్ర అలియాస్ ముని మరియు అతని భార్య బీరమ్మ శవాలను రెండు దుప్పట్లు మరియు ఒక బ్యాగు సహాయంతో కట్టి నీళ్లలోపైకి తేలకుండా ఉండుటకు,శవాలను డ్రిప్ పైపులతో మూడు కట్రాళ్లతో కట్టి నీళ్ళలో వేసినట్లు తెలిసిందన్నారు. తుమ్మాకుల మునీంద్ర అనే ముని అతని భార్య బీరమ్మలను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు,ఎక్కడైనా చంపి,మూటగట్టి నేరాన్ని కప్పిపుచ్చుకొనుటకు ఇక్కడికి తెచ్చి బావిలోని నీళ్లలో పడవేసినట్లుగా రాబడిన పిర్యాదు మేరకు మృతుడైన మునీంద్ర అలియాస్ ముని సోదరి పి.సిద్ధమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు చౌడేపల్లి పోలీస్ స్టేషనులో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా సదరు దర్యాప్తులో ఈనెల 9వ తేదీ రాత్రి ముదిరెడ్డిపల్లెకి చెందిన ఎర్రి మణి,తంగా వెంకట రమణా రెడ్డి (భూషణ్ రెడ్డి), మేకలచిన్నేపల్లెకి చెందిన నక్కల మధుసూదన్ రెడ్డి,హరినాథ రెడ్డి మరియు దేవిరెడ్డి మధుసుధన్ రెడ్డి బీడు భూమిలో దారికి అడ్డంగా అడవి జంతువుల మాంసం కోసం 11 కేవీ లైన్ నుండీ అక్రమంగా కరెంటు లాగినందుకుగానూ,ఆ కరెంటు తీగలకు దారిగుండా వెలుతుండిన మునీంద్ర అలియాస్ ముని మరియు అతని భార్య బీరమ్మలుకు తగిలి షాక్ గురై అక్కడికక్కడే చనిపోయా రన్నారు. విద్యుత్ తీగలు లాగిన ఐదుగురు వారి శవాలను దుప్పట్లలో మూట కట్టి కొండూరు వెంకటరాజు బావి దగ్గరకు తీసుకెళ్ళి శవాలు నీళ్ళలో తేలకుండా ఆ శవాలపైన రాళ్లు పెట్టి డ్రిప్ పైపులతో కట్టి బావిలో పడేసినారని దర్యాప్తులో తేలిందన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు ముదిరెడ్డిపల్లెకి చెందిన ఎర్రిమణి, తంగా వెంకట రమణా రెడ్డి అనే భూషణ్ రెడ్డిని,మేకలచిన్నేపల్లికి చెందిన మధుసూదన్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించామన్నారు. మిగిలిన నిందితులను త్వరలో అరెస్టు చేస్తామనీ ఎస్.ఐ.వెల్లడించారు.

ఇఫ్తార్ విందుతో మంత్రి ఇంట ముందుగా వచ్చిన రంజాన్

విశాలాంధ్ర - నగరి : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజా తన నివాసం వద్ద నియోజకవర్గంలోని ముస్లీం సోదరులకు సోమవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముస్లీం సోదరులను తన ఇంటికి పిలిచి ఇఫ్తార్ విందు పెట్టాలన్న కోరిక ఉండేదని అది నేడు తీరిందన్నారు. రంజాన్ పండుగను ముస్లీం సోదరులు ఉపవాసం ఉంటూ అతి పవిత్రంగా నిర్వహిస్తారని వారిని పిలిచి విందు పెట్టాలని ఆహ్వానించానన్నారు. తన ఆహ్వానానికి విలువ నిచ్చి ముస్లీం సోదరులతో పాటు అంతగా బయటకు రాని ముస్లీం మహిళలు కూడా వారి ఆడపడుచుగా నన్ను భావించి పెద్ద ఎత్తున విచ్చేసారని వారి అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తనను వారింటి బిడ్డగా భావించాలని ఏ సాయం అవసరమైనా ఏ భేషజాలు లేకుండా తనను అడగవచ్చున్నారు. గత ప్రభుత్వాలు ముస్లీం సోదరులు ఓటు బ్యాంకుగా మాత్రమే భావించారన్నాను. వైఎస్సార్, జగనన్న మాత్రమే వారి అభివృద్ధిని ఆకాంక్షించారన్నారు. నేడు అభివృద్ధి పరంగానే కాక రాజకీయంగాను వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతోందన్నారు. ప్రస్తుత బడ్జెట్లోను మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్కు 715 కోట్లు, ఇమామ్స్ అండ్ మౌజాన్స్ల ప్రోత్సాహకంగా 126 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. పుత్తూరులో షాదీ మహల్ నిర్మాణం జరుగుతుండగా, వడమాలపేటలో ఈద్గా ప్రారంభించామన్నారు. నగరి మండలంలో ముస్లీం సోదరులు నివశించే మీరాసాహెబ్ పాళెంను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. నగరిలోని షాదీ మహల్ నవీకరణకు కూడా త్వరలో జరుగుతుందన్నారు. ప్రతిరోజూ ముస్లీం సోదరులు ప్రార్థనల్లో భాగంగా రోజా చేస్తారని తన పేరుకూడా రోజా అని అందరి ఆశీర్వాదం తనకు ఉండాలని కోరారు. తన ఇంటికి విచ్చేసి ప్రార్ధనలు చేసి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలతో పాటు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ షంగిలి షన్మోహన్ మాట్లాడుతూ అర్హులైన మైనారిటీ లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి, కలెక్టర్ ముస్లీం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు చేశారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎంకు నిరసన సెగ

విశాలాంధ్ర-వెదురుకుప్పం: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి నిరసన సెగ తగిలింది. మంగళవారం పాతగుంట పంచాయతీలో అడపాలబైలు, కురివి కుప్పందళితవాడ, అగ్రహారం గ్రామాలలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ఈ క్రమంలో అడపాల బైలులో పక్కా ఇళ్ల నిర్మాణం కోసం,అలాగే డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని మహిళలు విన్నవించారు. అనంతరం కురివికుప్పం దళితవాడలో త్రాగునీరు, స్మశాన వాటిక,తదితర మౌలిక సదుపాయాలపై యువత డిప్యూటీ సీఎంను నిలదీశారు. దీంతో యువత ఆధ్వర్యంలో ప్రశ్నించిన శంకర్, డిప్యూటీ సీఎంల మధ్య కొద్దిసేపు మాటల యుద్ధం జరిగింది. గ్రామస్తులను పోగుచేసుకొని తెలుగుదేశం పార్టీ వాళ్లు ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేసి మాట్లాడుతున్నారని డిప్యూటీ సీఎం వాపోయారు. గ్రామంలోని సమస్యలు పరిష్కరించమని అడిగినందుకు మాపై గొడవలు చేస్తున్నారని గ్రామస్తులు చెప్పారు. కొద్దిసేపు పరస్పర మాటలు తోపులాటలు అనంతరం డిప్యూటీ సీఎం నారాయణ స్వామి మాట్లాడుతూ సమస్యలు గుర్తించడానికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేసింది అన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను తమకు విన్నవిస్తే పరిష్కారం చూపడానికి తాము సిద్ధంగా ఉన్నానని అన్నారు . అయితే కొందరు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉద్దేశపూర్వకంగానే గొడవలు సృష్టిస్తున్నారని చెప్పారు. అనంతరం కురుకుప్పం గ్రామంలో ఉన్న సమస్యలు అన్ని అధికారుల ద్వారా నోట్ చేసి పరిష్కారం చూపుతామని ఆయన హామీ ఇచ్చి వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పద్మనాభరెడ్డి, ఎంపీపీ నాగరాణి, జెడ్పిటిసి సభ్యులు సుకుమార్, స్థానిక సర్పంచ్ అబ్బుల్ రెడ్డి ,ఎంపీటీసీ సభ్యులు విజయ, నాయకులు బట్టి సుబ్రహ్మణ్యం, భీమశంకర్ రెడ్డి, పేట ధనుంజయ రెడ్డి, ఎంపీడీవో సుధాకర్ రావు, తాసిల్దార్ పుల్లారెడ్డి ,ఏపీఓ ఇందు, ఎపిఎం కవిత ,ట్రాన్స్కో ఏఈ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో త్రాగునీటి ఎద్దడి నివారణకుముందస్తు చర్యలు చేపట్టండి: కలెక్టర్

విశాలాంధ్ర-చిత్తూరు : జిల్లాలోని అన్ని గ్రామాలలో వేసవికాలం దృష్ట్యా త్రాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ వై. మేఘ స్వరూప్,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి లతో కలసి ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ శంకర్ బాబు,డి ఈ చంద్రా నాయక్, ఏపీఎస్పీడీసీఎల్ డిఈ శ్రీహరి, ఈఈ నాగేశ్వర్,ఈఈ విజయన్,సంబంధింత అధికారుల లతో వేసవిని దృష్టి లో పెట్టుకొని ప్రస్తుతం ఉన్న త్రాగునీటి వనరులు, రానున్న రోజుల్లో త్రాగునీటి ఎద్దడి రాకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువ గా కలదని, మే, జూన్ నెలలో వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని జిల్లాలో నీటి ఎద్దడి సమస్య లేకుండా ముందస్తు గా చర్యలు తీసు కోవాలనన్నారు. రానున్నరోజుల్లోమండలాల్లో త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేం దుకునేందుకుప్రణాళికను రూపొందించు కోవాలనన్నారు. మండల స్థాయిలో ఆర్డబ్ల్యూ ఎస్, ట్రాన్స్ కో ఏఇ, తహశీల్దార్,ఎంపిడిఓలతో మండల స్థాయి కమిటీలు ఏర్పాటు అయి త్రాగునీటి సమస్య ను పరిష్కారం చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాల న్నారు.

టీబీ వ్యాధి గ్రాస్తులకు పోషకాహారం పంపిణీ

విశాలాంధ్ర - గంగవరం: పలమనేరు ఎన్జీవో సంఘ సభ్యులు మంగళవారం టీబీ బాధితులకు పోషకాహారం పంపిణీ చేశారు. పలమనేరు ఎన్జీవో హెూం వద్ద మరియు గంగవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద టీబీ వ్యాధితో బాధపడుతున్న వారికి పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక దాతలు శ్రీపురం సీతారామయ్య, శేఘు నరసింహులు శెట్టి బి. నాగరాజు గుప్తాల సహకారంతో పోషకా హారం అందజేసారు. దాతలు వక్తలు వ్యాధి గ్రస్తులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరింత మందికి సహకారం అందించ దానికి సేవా సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓ సంఘం అధ్యక్షులు ఆనందబాబు, పిపిఎస్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం పిళ్లై,కార్యదర్శి నరసింహులు, డాక్టర్ నారాయణ స్వామి, వైద్య శాఖ సిబ్బంది జగదీశ్వరి, గౌతమి, విజయకుమార్, జ్యోతీశ్వర్, పిపిఎస్ సభ్యులు, నారాయణ రెడ్డప్ప, సుబ్రహ్మణ్యం, విజయకుమార్,సాంభయ్య శ్యామ్ రాజ్, రామ చంద్ర, నిసార్, పొన్ముడి, ధర్మయ్య ,పాండురంగ, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వేసవి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-పలమనేరు : తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో సాయి గార్డెన్ సిటీ లోని కళామందిరంలో ఉచిత వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు పి తులసినాదం నాయుడు తెలిపారు. 1 నుండి7 తరగతుల విద్యార్థులకు మే నెల1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి 10:30 గంటల వరకు తరగతులు నిర్వహిస్తామన్నారు. రోజుకు ఒక కథ,ఒక పద్యం,ఒక సూక్తి,వ్యక్తిత్వ, వికాస,సంభాషణ,చెప్పడం జరుగుతుందన్నారు. అలాగే తెలుగు భాషగొప్పతనం గురించి కూడా చెబుతామన్నారు. పిల్లలను తరగతులకుపంపాలనుకునే తల్లిదండ్రులు ఈనెల 25వ తేదీ లోపు 9346 249011 కు ఫోన్ చేసి పేర్లునమోదు చేసుకోవాలన్నారు.

ఉపాధి హామీ పనులు తనిఖీ

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం బోడి రెడ్డి గారి పల్లె ,పాళెం పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం ఎంపీడీవో సుగుణమ్మ తనిఖీ చేశారు. కూలీల మస్టరు హాజరును పరిశీలించారు. ప్రతికూలికి పని కల్పిస్తామని కూలీలు ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం కల్లూరు గ్రామ సచివాలయం-2 ను తనిఖీ చేశారు. స్పందనర్జీలను పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. గ్రామ సచివాలయాల సిబ్బంది తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని ఆదేశించారు. ఎంపీడీవో వెంట కార్యదర్శి యుగంధర్, జె. ఈ కృష్ణయ్య ఉన్నారు.

కర్ణాటక మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - చౌడేపల్లె : కర్ణాటక మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్న ఓ వ్యక్తిని సోమవారం అరెస్ట్ చేసినట్లు చౌడేపల్లె ఎస్.ఐ.రవికుమార్ పేర్కొన్నారు. ఆయన కథనం మేరకు వివరాలు. కర్ణాటక మద్యం రవాణా,విక్రయాలపై తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని పందిళ్లపల్లె,చుక్కలవారిపల్లెకు చెందిన లేట్ ఎస్.గంగులప్ప కుమారుడు ఎస్.వెంకటరమణ (25) అనే వ్యక్తి పందిళ్లపల్లె బస్ స్టాప్ వద్ద కర్ణాటక మద్యం విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకున్నామన్నారు. అతని వద్ద నుండి రూ.669 విలువ చేసే 25 కర్ణాటక టెట్రా మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నావ న్నారు. అనంతరం నిందితుడిపై కేసు నమోదు,అరెస్ట్ చేసి రిమాండుకి తరలించామన్నారు. ఈ దాడిలో పోలీసు సిబ్బంది పాల్గొన్నట్లు ఎస్.ఐ.వెల్లడించారు.

సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలంలో 16 మంది గ్రామ సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఎంపీడీవో సుగుణమ్మ తెలిపారు. విధుల్లో అలసత్వం వహించిన మంగళంపేట, దిగువ పోకలవారిపల్లె, మతుకువారిపల్లె, గడ్డం వారి పల్లె, దేవళం పేట, ఎర్ర పాపి రెడ్డి గారి పల్లె, కావేటి గారి పల్లె, కల్లూరు-2, రాయవారి పల్లె సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు మంగళంపేట, కల్లూరు-2, రాయ వారి పల్లె సచివాలయ మహిళా పోలీసులకు, మంగళంపేట దిగువ పోకల వారి పల్లె, మతుకు వారి పల్లె, గడ్డం వారి పల్లె సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

ఉపాధ పనుల వద్ద మౌలిక వసతులు తప్పనిసరి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: ఉపాధి హామీ కూలీలకు ఎండలు మెండగా ఉండటంవల్ల పని వద్ద మౌలిక వసతులు కల్పించాలని ఎంపీడీవో సుగుణమ్మ అన్నారు. పులిచెర్ల మండలం పాళెం పంచాయతీలో మంగళవారం ఉపాధి పనులను పరిశీలించారు. ప్రతికూలికి వంద రోజులు పని తప్పనిసరి కల్పించాలని పనికి సకాలంలో కూలీలకు బిల్లులు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జెఈ కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ శారద ఉన్నారు.

కూలీల సంఖ్య పెంచండి

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని పాల సముద్రం ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు మంగళవారం నాడు విఆర్ కుప్పంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అడిగిన వెంటనే వారికి పని కల్పించాలని ఎక్కడ నిర్లక్ష్యం వహించకూడదని ప్రతి కుటుంబానికి వంద రోజులు తప్పనిసరిగా పని కల్పించాలని అదేవిధంగా చేసిన పనికి సకాలంలో బిల్లులు లబ్ధిదారులకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు వేసవికాలంలో ఎండల అధికంగా ఉండడం వల్ల పని దగ్గర కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏపీవో బాల ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లల బంగారు భవిష్యత్తును బాల్యవివాహాల నుంచి కాపాడండి

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలంలో రిడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమం రీడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్ కోదండపాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా బాల్యం ముద్దు-బాల్యవివాహాలు వద్దు అని గోడ పత్రికను ఐరాల మండల తహసిల్దార్ సుశీల, ఎస్సై వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సుశీల మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలు గురించి అలాగే బాల్య వివాహ చట్టాల గురించి వివరించడం జరిగింది. అలాగే ఈ గోడ పత్రికలను ప్రతి గ్రామంలో మహిళా సంఘం సభ్యులకి మరి యు అంగన్వాడీ కార్యకర్తలకు అందజేసి వివాహాలపై అవగాహన కల్పించాలని రేట్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ థియో స్టీఫెన్ పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

స్మార్ట్ సిటీ పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర -తిరుపతి : స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కింద తిరుపతి నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ హరిత అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కింద నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై మంగళవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే పూర్తి అయిన ప్రాజెక్టుల నిర్వహణ చక్కగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. అలాగే పనులు జరుగుతున్న ప్రాజెక్టులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి నాణ్యతతో పూర్తి అయ్యేలా చూడాలన్నారు. నగరంలో ముఖ్యమైన ప్రాజెక్టులు అయిన శ్రీనివాస సేతు, వినాయకసాగర్ , భూగర్భ విద్యుత్ కేబుల్ వంటి ప్రాజెక్టులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు ఈ సమావేశంలో జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, ఈ ఈ చంద్రశేఖర్, డి.ఈ. మోహన్, ఏ.ఓ. రాజశేఖర్, ఏఈకాం ప్రతినిధి బాలాజీ, స్మార్ట్ సిటీ సిబ్బంది ఉన్నారు.

చిన్నారికి వికటించిన టీకా: ఆందోళనలో తల్లిదండ్రులు



విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం రౌతుసూరమాలలో ఓ చిన్నారికి టీకా మందు వికటించిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. టీకా వికటించడంతో చిన్నారి తల్లిదండ్రులు, బంధువులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఆ చిన్నారికి శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. బాధితురాలి బంధువు శశి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తొట్టంబేడు మండలం రౌతుసూరమాలకు చెందిన వంశీ, చంద్రిక దంపతులకు వర్షిణి అనే ఐదు నెలల చిన్నారి ఉంది. ఈ బాలికకు ఇటీవల రౌతుసూరమాల పరిధిలో పని చేసే ఓ ఏఎన్ ఎం టీకా మందు వేశారు. గతంలో మూడో నెలలో వేసి టీకా వికటించడంతో భయపడిన వీరు టీకా మందు వేయవద్దని అభ్యర్థించారు. అయినా సదరు ఏఎన్ ఎం ఏమీ కాదంటూ వర్షిణికి టీకా మందు వేశారు. దీంతో ఆ బాలికకు చేయి వాపు రావడంతో వారు శ్రీకాళహస్తిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకువచ్చి చికిత్స చేయించారు. టీకా వేసిన చోట చీము పట్టినట్లు వైద్యులు గుర్తించారు. ఆ తరువాత ఆ బాలికను చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. వారి సూచనల మేరకు వర్షిణిని శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తీసుకువచ్చి చికిత్స చేయిస్తున్నారు. టీకా కారణంగా చేయి బాగా వాపు రావడం... చీము ఎక్కువగా పట్టడంతో మంగళవారం ఆ బాలికకు ఆపరేషన్ చేశారు. టీకా నిర్లక్ష్యంగా వేయడంతోనే ఇలా జరిగిందని వర్షిణి బంధువు శశి ఆరోపిస్తున్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేస్తున్నారు.

ఏపీఆర్‌జేసిల్లో ఇంటర్మీడియేట్ ప్రవేశానికి దరఖాస్తులకు 24వరకు గడువు

-కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో 2023-24వ సంవత్సరానికి గానూ ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం లో ప్రవేశానికి ఈనెల 24వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు అని,ప్రవేశ పరీక్ష మే 20 అని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు,విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వ నాథ్ రెడ్డి తెలియచేశారు.ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బీపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూప్‌లతో పాటు వృత్తి విద్యా కోర్సులైన ఈఈటి, సీజీటీ గ్రూపుల్లో సీటు పొందవచ్చన్నారు.ఏ.పీ.ఆర్.జే.సి. కళాశాలలో విలువలతో కూడిన ప్రామాణిక విద్యను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బోధన మరియు ఉచిత వసతి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వం విద్యా సంస్థల నందు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో మంచి స్టడీ మెటీరియల్ అందించి ఉత్తమ ఫలితాలను సాధించ దానికి తమ విద్య సంస్థ కృషి చేస్తుందని తెలియ చేశారు.గత ఏడాది 2022 ఏ.పీ.ఆర్.జే.సి. ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకును తమ విద్యార్థిని సొంతం చేసుకున్నారు అని,గత 33 సంవత్సరాలుగా సైనిక్ , నవోదయ, పాలిటెక్నిక్, వంటి పోటీ జాతీయ మరియు రాష్ట్రస్థాయి లో ఉత్తమ ర్యాంకులను సాదిస్తునట్లు తెలిపారు.మరిన్ని వివరాలకు 9399976999 / 8688888802 ఫోన్ నంబర్లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చన్నారు.

ఆటోలకు ఈ చలానా రద్దు చేయకపోతే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ను ముట్టడిస్తాం

జిల్లా కార్యదర్శి ఎన్ .శివ డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి : స్థానిక బైరాగి పట్టెడ (ఏఐటియుసి) కార్యాలయంలో నగర ఆటో యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం భాస్కర్ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ .శివ ముఖ్య అతిథిగా పాల్గొని డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ తిరుపతి నగరం రోజురోజుకు విస్తరిస్తున్న నగరంలోని ప్రధాన రోడ్లు విస్తరించకపోవడంతో వాహనాల సంఖ్య పెరిగిపోతుండడంతో ఆర్టీసీ బస్టాండ్ .రైల్వే స్టేషన్. గాంధీ రోడ్డు. కర్నాల వీధి. తీర్థకట్ట విధి. చిన్న బజార్ వీధి. తిలక్ రోడ్డు లాంటి.ప్రధాన రోడ్లు ట్రాఫిక్ తో నిండి ఉంటాయి కొంతమంది పోలీసులు అత్యుత్సాహముతో సెల్ ఫోన్ లో ఫోటోలు తీసి ఈ చలానాలు వేస్తున్నారు డ్రైవర్లు రోజంతా కష్టపడినా ఆటో అద్దెకు ఈ చలానా కట్టడానికి సరిపోవడం లేదు నిరంతరము ట్రాఫిక్ లో ఉండవలసిన ఆటోలు ఊరు చివరన పెట్టుకోమంటారా అని పోలీసులను సూటిగా ప్రశ్నించారు ఇప్పటికైనా ఆటోలకు ఈ చలానా రద్దు చేయకపోతే నగరంలోని డ్రైవర్లను చైతన్యపరిచి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేవై .రాజా, ఎన్‌డి. రవి. ఎం. వెంకటేష్ .పూర్ణ చంద్ర. శంకర .కుమార, సతీష్,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

రవీంద్ర భారతి హైస్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర -తిరుపతి : స్థానిక కొర్లగుంట రవీంద్ర భారతి హైస్కూల్ నందు యు. కే. జీ. మరియు 5 వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఘనంగా కాన్వొకేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమాచార్య ప్రాజెక్ట్ మాజీ డైరెక్టర్, శ్రీ మేడసాని మోహన్, విశ్వం విద్యా సంస్థల, అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి, ప్రముఖ మెజీషియన్ విజయ కుమార్,రవీంద్ర భారతి స్కూల్ కరస్పాండెంట్ రవీంద్ర నాద రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడసాని మోహన్ మాట్లాడుతూ పిల్లలు ఏకాగ్రత లో ప్రహల్లాదుని లా వుండాలని బాల్యం నుండి లక్ష్య సాధన కు క్రమశిక్షణ కలిగి ఇష్టంగా చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. అప్పుస్మా రాయలసీమ జోన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అబ్దుల్ కలాంని ఆదర్శంగా తీసుకొని దేశం గర్వించ దగ్గ పౌరులు గా ఎదగాలన్నారు.విజయ కుమార్ తన అద్భుతమైన ప్రదర్శన తో విద్యార్థులను మైమరపించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఆకట్ట కున్నాయి.

వార్డుల్లో పలు సమస్యలు తెలుసుకుంటున్న డాక్టర్

విశాలాంధ్ర-వెంకటగిరి : మన డాక్టర్ మస్తాన్ పట్టణ పలకరింపు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ అందులో భాగంగా ఈ రోజు వెంకటగిరి టౌన్ 3వ వార్డ్ 4వ వార్డ్ ప్రజలను పలకరించి..రెండు వార్డులో తిరిగి పలు సమస్యలును అడిగి తెలుసుకున్నారు. శాలి కాలనీలోని శ్రీ వరసిద్ధ వినాయక స్వామి దేవాలయం నందు ఆలయ పూజారి గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి మస్తాన్ యాదవ్ ని ఆశీర్వదించారు. అనంతరం మన డాక్టర్ మస్తాన్ గ్రామీణ ఆరోగ్యం శిబిరాన్ని 3వ 4వ వార్డ్ సాలు కాలనీ శ్రీ రాములవారి మందిరం దగ్గర ఏర్పాటు చేసి.. కీళ్ల నొప్పులు,మెడ నొప్పులు, తలనొప్పి మరియు పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 350 పై చిలుకు ప్రజలకు వైద్య సలహాలతో పాటుగా ఉచితంగా మందులు అందజేశారుఈ కార్యక్రమంలో 3వ 4వ వార్డులు తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు స్నేహితులు పాల్గొన్నారు.

వీరభద్రుని ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో ఉన్న కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారికి విశేషాలంకరణ ఏర్పాటు చేశారు. అనంతరం అన్నదాన సమాజం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ కార్యదర్శి తుమ్మూరు మునిమోహన్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్న

మోదీ పాలనను సాగనంపుదాం

21న సిపిఐ సిపిఎం తిరుపతిలో జరిగే బహిరంగ సభ జయప్రదం చేయండి: సిపిఐ సిపిఎం జిల్లా కార్యదర్శి పిలుపు

విశాలాంధ్ర -తిరుపతి : దేశంలో ప్రభుత్వ సంస్థలను కార్పోరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్న మోదీ పాలను సాగనంపుదాం అని సిపిఐ సిపిఎం నాయకులు స్పష్టం చేశారు.ఈరోజు ఉదయం ఏడు గంటల నుండి 10 గంటల వరకు కొర్లగుంట ప్రాంతంలో సిపిఐ ,సిపిఎం ఆధ్వర్యంలో మోదీని గద్ద దించండి - దేశాన్ని కాపాడండి నినాదంతో భారతదేశంలో లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుట కొరకై ఐదవ రోజు పాదయాత్ర చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి సిపిఎం జిల్లా కార్యదర్శిలు వందవాస నాగరాజు, మాట్లాడుతూ సరేంద్ర మోదీ 9 ఏళ్ల పాలనలో దళితుల మీద దాడులు పెరిగిపోయాయని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని , లౌకిక వ్యవస్థను విచ్ఛిన్నకరం చేశారని వాపోయారు. దేశంలో ప్రభుత్వ సంస్థలన్నీ కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసి నిరుద్యోగ బతకులు అగాతంలోకి జారిపోతున్నాయని అన్నారు. రాజ్యాంగబద్ధంగా నిర్మితమైన న్యాయవ్యవస్థను, సిబిఐ, ఎన్నికల కమిషన్ వారి గుప్పెట్లో పెట్టుకొని గొంతెత్తిన వారిపై అక్రమ కేసులు బనాయించి కొంతమందిని జైల్లో పెట్టి, మరి కొందరిని ఎన్నికలకు దూరం చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పద్ధతిలో మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వాపోయారు. రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా, పోలవరానికి పూర్తిస్థాయిలో నిధులు, రాజధాని నిర్మాణం, రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, విభజన చట్టంలో పేర్కొన్న అన్ని హామీలను పరిష్కారం చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం వీటిలో ఏ ఒక్కటి అమలు చేయలేదని దుయ్యబద్దారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి ప్రతిరోజు రాష్ట్రంలో దళితుల మీద దాడులు పెరిగిపోతున్నాయని, ఎస్సీ ఎస్టీలకు రావలసినటువంటి నిరుద్యోగులకు రుణాలు నాలుగు సంవత్సరాలలో ఒక్కరు కూడా ఇవ్వలేదని, ఎస్సీ కార్పొరేషన్ నిధులు కూడా నవరత్నాలకు వాడుతున్నారని తెలపారు. ం ఈనెల 21 వ తారీఖున సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో మార్కెట్ ఎదురుగా ఉన్నటువంటి పాత మున్సిపల్ ఆఫీసు ముందర సాయంత్రం నాలుగు 4 గంటలకు పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు యావత్తు ప్రజానీకం హాజరై బహిరంగ సభ జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ,సిపిఎం నగర కార్యదర్శి, సుబ్రహ్మణ్యం కార్యవర్గ సభ్యులు కే రాధా కృష్ణ, చిన్నం పెంచలయ్య , ఉదయ్ కుమార్ సిపిఐ నాయకులు, రవి, గోవింద స్వామి, రామకృష్ణ, పద్మనాభ రెడ్డి, సురేష్, పూర్ణ, సూరి, విజయ, ప్రమీలమ్మ, అలివేలమ్మ, అఖిల హరిత సిపిఎం నాయకులు మాధవ్, బుజ్జి, వేణు, ముని రాజా, రాధాకృష్ణ, ఎస్ డి శ్రీను, చిన్న, మల్లికార్జున రావు, రమేషు, రాజు, పార్థసారథి, రవి, అక్బర్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి విద్యా కేంద్రంగా కావాలంటే గోపాలన్న పాలన రావాలి

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి విద్యా కేంద్రంగా కావాలంటే మళ్లీ గోపాలన్న పాలన రావాలని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన శ్రీకాళహస్తి మండలంలోని గోపాలకృష్ణాపురం, శనగలమిట్ట ప్రాంతాల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో తాము పడుతున్న కష్టాలను ప్రజలు ఆయనకు వివరించారు. నాలుగేళ్లలో తమ గ్రామాల్లో కనీసం ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదని వారు వాపోయారు. పసిపిల్లలు చదువుకునే పాఠశాల కూడా మూడేళ్లుగా పునాదుల్లోనే ఉందన్నారు. పేదలకు పక్కా గృహాలు లేక అల్లాడుతున్నామన్నారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల పిల్లలు చదువుకునే పాఠశాల భవన నిర్మాణ పనులు కూడా ఆపేయడం బాధాకరమన్నారు. పాత భవనంలో విద్యార్థులు చదువుకోవాలంటే భయపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గోపాలకృష్ణాపురం, శనగలమిట్ట గ్రామాల్లో చాలా మందికి పక్కా గృహాలు లేక పూరి గుడిసెల్లో నివసిస్తున్నారన్నారు. వీరికి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో ఇలాంటి సమస్యలు ఉండేవి కావన్నారు. ఆయన హయాంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఐఐటీ, ఐఐఎస్ఈఆర్ వంటి ప్రముఖ జాతీయ విద్యా సంస్థలు ఏర్పాటు చేశారన్నారు. శ్రీకాళహస్తిలో బాలికలకు మూడు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత కూడా బొజ్జల గోపాలకృష్ణారెడ్డిదే అన్నారు. ఇవే కాకుండా శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో గ్రామీణ ప్రాంతంలో ఉండే పేదల పిల్లలు చదువుకోవడానికి అనేక పాఠశాలలు మంజూరు చేయించిన ఘనత కూడా తమ తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డికే దక్కుతుందన్నారు. తన తండ్రి ఎంతో కష్టపడి శ్రీకాళహస్తిలో స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయిస్తే వైసీపీ అధికారంలోకి వచ్చాక మూయించారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే తన తండ్రిలా విద్యా సంస్థలు ఏర్పాటు చేయించడంతో పాటు అభివృద్ధి చేస్తానని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు పెద్ద మనసుతో తనను ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా గోపాలకృష్ణాపురం, శనగలమిట్టలో ప్రజలు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి పూలవర్షం కురిపించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి రంగినేని చెంచయ్య నాయుడు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి బత్తిరెడ్డి, యూనిట్ ఇంచార్జి సతీష్, రమేష్, మునిరజానాయుడు, యువత అధ్యక్షులు కృష్ణ యాదవ్, నరసయ్య, సుబ్రహ్మణ్యంనాయుడు, బలరాం యాదవ్, మహేంద్ర పాల్గొన్నారు.

ఒక్కో సచివాలయానికి రూ. 20 లక్షలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : అభివృద్ధి పనుల కోసం నియోజకవర్గ పరిధిలోని ఒక్కొక్క సచివాలయానికి 20 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. మంగళవారం ఆయన సొసైటీలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంజూరైన నిధులతో అనేక అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమంలో 100 సచివాలయాల పరిధిలో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నామని ప్రభుత్వం ఒక్కొక్క సచివాలయానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేసిందన్నారు. 400 పైచిలుకు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించనట్లు తెలిపారు.వాటిలో 300 పైగా పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. చర్చిల నిర్మాణానికి నియోజకవర్గానికి కోటి రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింద న్నారు. నియోజకవర్గంలో 8 నూతన చర్చిల నిర్మాణానికి కలెక్టర్ కు ప్రతిపాదనలు పంపించామన్నారు. చిల్లకూరు మండలంలో సిలికా తవ్వకాలతో నష్టపోతున్నామని రైతులు తమ దృష్టికి తీసుకోస్తే వీటిపై కలెక్టర్ తో చర్చించామన్నారు. త్వరలో కమిటీ సభ్యులను పంపిస్తారని రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు, బత్తిని విజయ్ కుమార్, మురళి, అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గద్దె దించే వరకూ పోరాటం: వామపక్ష నాయకులు

విశాలాంధ్ర - గూడూరు : కేంద్రంలో ఉన్న బీజేపీని గద్దె దించే వరకూ పోరాటం ఆగబోదని సీపీఐ, సీపీఎం నాయకులు స్పష్టం చేశారు. గూడూరు పట్టణంలో ఈ నెల 14న ప్రారంభించిన ప్రచార భేరి పాదయాత్ర మంగళవారం ఐదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఐ, సీపీఎం నాయకులు శశి కుమార్, శివ కుమార్ లు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, నిరంకుశ పాలనను ప్రజల్లో ఎండగట్టేందుకు ఈ పాదయాత్రలను ఈ నెలాఖరు వరకూ కొనసాగిస్తామన్నారు. మంగళవారం గూడూరు రెండవ పట్టణంలోని మాళవ్యా నగర్, కోర్టు సెంటర్, వంకిన గుంట, ఎగువ వీరారెడ్డి పల్లె ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను ఎండగట్టేందుకు ప్రజలు సంసిద్ధం కావాలన్నారు. బిజెపి ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలను చట్టాలుగా తీసుకురావడానికి వామపక్షాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఆర్థిక విధానాలు, అధిక ధరలు, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, జీఎస్టీతో భారాలు, మతోన్మాదం, పౌరసత్వం, ఢిల్లీలో దాడులు, మత మార్పిడిలు, మైనార్టీ పై దాడులు, దళితులపై దాడులు, అవినీతి రఫెల్ ఆదాని కుంభకోణం తదితర అంశాలపై బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. జాతీయ ప్రాజెక్టుగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, పోలవరం నిర్వాసితులకు నిధులు ఇవ్వకపోవడం, ప్రత్యేక హెూదా, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, పెంచడంతోపాటు పార్లమెంటులో వ్యవసాయ చట్టాలు, విద్యుత్ సవరణ చట్టం, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, కడప ఉక్కు ఫ్యాక్టరీ, రాజధాని నిర్మాణం, వంటి పరిశ్రమలకు నిధులు ఇవ్వకపోవడం తదితర అంశాలపై ప్రజల పక్షాన పోరాడుతున్నామన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదానీ కంపెనీలకు రాష్ట్ర వనరులు, సంపద, పరిశ్రమలన్నీ కూడా కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పూర్తిగా రాష్ట్ర ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కాలేషా బాయ్, రమేష్, చంద్రయ్య, సీపీఎం నాయకులు, రమణయ్య ప్రసాద్, ముత్యాలయ్య, సురేష్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఒకటో వార్డులో కురుగొండ్ల ఆధ్వర్యంలో

ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమం

విశాలాంధ్ర-వెంకటగిరి:ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా వెంకటగిరి పట్టణములోని 1వ వార్డ్, బంగారుపేట నందు పాల్గొన్న మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంఛార్జీవర్యులు కురుగొండ్ల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ ఇదేమి కర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమంపై ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ప్రజలు అనేక సమస్యల పై మాట్లాడినారు. ఈ కార్యక్రమంలోని పట్టణ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జీలు, పార్లమెంట్, అనుబంధ కమిటీ సభ్యులు, నియోజకవర్గ అనుబంధ కమిటీ, పట్టణ కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు, యూనిట్ ఇంచార్జిలు, అన్ని వార్డుల ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, వార్డు పార్టీ నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 20న శ్రీవారిఆర్జితసేవాటికెట్ల కోటా విడుదల

విశాలాంధ్ర -తిరుపతి : తిరుమల శ్రీవారి ఆర్జిత సేవాటికెట్లకు సంబంధించిన జూలై నెలకోటాను ఏప్రిల్ 20న ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లోవిడుదలచేయనుంది. ఈ సేవాటికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఏప్రిల్ 22వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు లక్కీడిప్ లోటికెట్లు మంజూరవుతాయి. ఈ టికెట్లు పొందిన వారు సొమ్ము చెల్లించి ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.అదేవిధంగా, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవాటికెట్ల కోటాను ఏప్రిల్ 20వ తేదీ ఉదయం 11.30 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.శ్రీవాణిటికెట్ల ఆన్ లైన్‌కోటా.శ్రీవాణిట్రస్టు టికెట్లకు సంబంధించిన జూలై నెల ఆన్ లైన్‌కోటాను ఏప్రిల్ 20వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు టిటిడివిడుదల చేయనుంది. ఏప్రిల్ 21న అంగప్రదక్షిణం టోకెన్లు.జూలై నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్లకోటాను ఏప్రిల్ 21న ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. వృద్ధులు, దివ్యాంగుల దర్శనకోటా. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా మే నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్లకోటాను ఏప్రిల్ 21న మధ్యాహ్నం 3 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమలలో మే నెల గదుల కోటాను ఏప్రిల్ 26న ఉదయం 10 గంటలకు, తిరుపతిలో మే నెల గదుల కోటాను ఏప్రిల్ 27న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.భక్తులు ఈ విషయాలను గమనించి టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి

వైద్యులు భావనారాయణ, అరాఫత్

విశాలాంధ్ర-చిల్లకూరు: తీవ్రస్థాయిలో వీస్తున్న వేడిగాలుల వలన వడదెబ్బ, డీహైడ్రేషన్‌కు గురికాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని చిల్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు భావనారాయణ, అరాఫత్‌లు సూచించారు. అధికంగా మంచి నీరు, పండ్లరసాలు, లేత కొబ్బరి నీళ్ళు, మజ్జిగ తదితర ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.మితాహారం, పరిశుభ్రత పాటిస్తూ రోజుకు రెండుసార్లు స్నానం చేయాలి, ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచుకోవాలి అన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటే వేసవికాలంలో ఇబ్బందులు దగ్గరకు రావన్నారు.

ఈద్గా మైదానాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరంలో రానున్న రంజాన్ సంధర్భంగా తిరుపతి శ్యాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి మంగళవారం ఎస్వీ యూనివర్శిటి రహదారిలో వున్న ముస్లింల ప్రార్ధనా స్థలం ఈద్గా మైదానాన్ని సందర్శించి ముస్లిం నాయకులతో సౌకర్యాలపై చర్చించారు. మైదానంలో వేసవికాలం కావున గతం కంటే ఎక్కువగా పందిళ్లు వేయించి కూలరులు, ఫ్యాన్లు, మంచి నీరు ఏర్పాటు చేయించాలని అధికారులకు సూచించారు. తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష ముస్లిం పెద్దలతో మాట్లాడుతూ తిరుపతి కార్పొరేషన్ తరుపున రంజాన్ రోజు ప్రార్థనల కోసం వచ్చేవారికి ఇబ్బందులు ఎదురుకాకుండా ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తామన్నారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, స్టాండింగ్ కమిటి సభ్యులు యస్.కె. బాబులు మాట్లాడుతూ గతంలో కంటే ముస్లింల ప్రార్థనలు చేసుకునే మైదానంలో ఎక్కడ రాజీ పడకుండా ఏర్పాట్లు చేయిస్తున్న ఎమ్మెల్యే భూమనకు ముస్లిం సోదరులు తరుపున హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు పాలగిరి ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, కార్పొరేటర్ కొటూరు ఆంజనేయులు, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ ఇమ్రాన్, తిరుపతి ఖాజీ సయ్యద్ షఫీ మహమ్మద్ ఖాద్రి, నాయకులు మాలిక్, ఇస్మాయిల్, చాంద్ బాషా, గఫుర్ మునిసిపల్ డిఈ రవీంద్ర రెడ్డి, శానిటరి సూపర్ వైజర్ చెంచయ్య పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి శ్రీకాళహస్తి పట్టణం వీఎంపల్లెకు చెందిన పసల కుమారస్వామి దంపతులు మంగళవారం రూ.16,001లు విరాళంగా అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గ్రంథాలయాలకు కొత్త పుస్తకాలశోభ

గ్రంథాలయ అధికారిణి రెడ్డెమ్మ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : గ్రంథాలయాలకు కొత్త పుస్తకాల శోభ వచ్చిందని గ్రంథాలయ అధికారిణి రెడ్డెమ్మ తెలిపారు. జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ ఎన్.మధుబాల ఆదేశాలతో పాఠకులు కోరిన పుస్తకాలను కొనుగోలు చేసి అన్ని గ్రంథాలయములకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. క్యాట్ పుస్తకాలు, జనరల్ నాలెడ్జ్, పురాణాలు, చరిత్ర, సైన్సు అండ్ టెక్నాలజీ, చిన్న పిల్లల కథల పుస్తకథ పుస్తకములు, కాంపిటీషన్ పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రంథాలయములో సభ్యత్వము పొంది పుస్తకాలను ఇండ్లకు తీసుకుని వెళ్ళి చదువుకునే సౌకర్యము కూడా ఉందన్నారు. ఈ వేసవి సెలవులలో తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయమునకు పంపి పఠనాశక్తిని పెంపొందించుకునే విధంగా చేయాలని గ్రంథాలయాధికారిణి ఎ.రెడ్డెమ్మ కోరారు. గ్రంథాలయములో ప్రతి ఆదివారము చదవడం మాకిష్టం ప్రోగ్రామ్ కూడా నిర్వహించబడుతున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-చిల్లకూరు: మండల పరిదిలోని యేరూరు గ్రామ పంచాయతీ అల్లీపురం గ్రామానికి చెందిన గోను వెంకయ్య (59) టివిఎస్ ఎక్సెల్ మోపెడ్ వాహనం మీద చింతవరం నుండి యేరూరు వైపు వెళ్తుంటే, మల్లారెడ్డి వద్ద పుచ్చకాయల లోడుతో వస్తున్న మినిలారి ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గోనువెంకయ్య ప్రాణాలు కోల్పోయారు. మృతునికి ఇద్దరు మగ పిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని మరణాంతర పరీక్షల నిమిత్తం గూడూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిల్లకూరు పోలీసువారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి దుర్మరణం

విశాలాంధ్ర-పెళ్లకూరు : మండలంలోని పునబాక గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ నందు తుమ్మ తొట్టి. సుధాకర్ అను వ్యక్తిని కరెంటు లేదని కాలనీలో కొంతమంది స్తంభం పైకిఎక్కి లైన్ బిగించమని అడగగా, అతను కరెంట్ పోల్ పైకి ఎక్కి కరెంట్ బిగిస్తుండగా కరెంట్ పాస్ అవడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. అతని వయసు 35 సంవత్సరాలు. మరణించిన వ్యక్తికి ఇద్దరు భార్యలు అయినందున కుటుంబ కలహాలతో విడిపోవడంతో తన తండ్రి వద్దే ఉండి జీవనం సాగిస్తున్నాడు. స్థానికల సమాచారంతో విషయం తెలుసుకున్న పెళ్లకూరు ఎస్సై సిహెచ్. కృష్ణారెడ్డి సంఘటనా స్థలం చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

అంగన్వాడీ చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని వరద నగర్ లో ఉన్న అంగన్వాడి పాఠశాలకు పట్టణానికి చెందిన ఉదయభాస్కర్ దాతృత్వంలో మంగళవారం చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు, తినబండారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉదయభాస్కర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటామని ఈ ఏడాది అంగన్వాడీ పాఠశాలకు అవసరమైన ప్లేట్లు, గ్లాసులు అందించామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంకా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రనిల్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మైనారిటీ నాయకులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణం సొసైటీ ప్రాంతంలోని నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావును ముస్లిం మైనారిటీ సోదరులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గూడూరు రెండవ పట్టణం పరిధిలోని మసీదులో నమాజ్ చేసుకోవడానికి పలువురు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఏ విధమైన సమస్యలు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.